

పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

పాపన్న స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి
- జిల్లాలో ఘనంగా పాపన్నగౌడ్ జయంతి

8



శివయ్యకు వరదాభిషేకం..
- గోదావరి నీటిలో ఉమా మహేశ్వర ఆలయం

మండలంలోని ఉమ్మెడ శివారులో గోదావరి నది ఒడ్డున ఉన్న ఉమా మహేశ్వర ఆలయం వరద నీటిలో మునిగింది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద ఉధృతి పెరిగింది. దీంతో నది ఒడ్డున ఉన్న ఉమా మహేశ్వర ఆలయం చుట్టూ వరద చేరింది. కాగా ప్రతీ సంవత్సరం నాలుగు నెలల నుంచి ఐదు నెలల పాటు శ్రీ ఉమా మహేశ్వర ఆలయం నీటిలో ఉంటుంది.

- నందిపేట, ఆంధ్రజ్యోతి



జల పుష్పాల షికారు..
- చిక్కడ్‌పల్లి చెరువు వద్ద యువకుల చేపల వేట

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని చిక్కడ్‌పల్లి చెరువు నిండుకుండలా మారి అలుగు పారుతోంది. దీంతో అలుగు నుంచి చేపలు రావడంతో యువకులు, పిల్లలు పెద్ద ఎత్తున చేపల వేట కొనసాగిస్తున్నారు. కాగా, వరద ఉధృతితో పంట పొలాలు మునగడంతో పాటు పంట కాలువలు ప్రమాదకరంగా పారుతున్నాయి. దీంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

- రుద్రూరు, ఆంధ్రజ్యోతి



శ్రీరాం.. జన సాగరం
- ఎస్సారెస్పీ వద్ద పర్యాటకుల సందడి

ఎస్సారెస్పీ వరద గేట్లు ఎత్తడంతో ప్రాజెక్టు సందర్శనకు పర్యాటకుల తాడికి పెరిగింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చిచేరుతోంది. దీంతో గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. కాగా, ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు అనుమతి లేదని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై సుహాసిని తెలిపారు.

- మెండోరా, ఆంధ్రజ్యోతి

శ్రీరాంసాగర్ గేట్లు ఎత్తడంతో దిగువకు ప్రవహిస్తున్న నీరు



జిల్లాలో ఇటీవల కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాలతో ప్రాజెక్టులకు జలకళ వచ్చింది. జిల్లాకు ప్రధాన నీటి వనరులైన నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతో జిల్లాలో పంటల సాగుపై ఆశలు నింపాయి. రెండు నెలలుగా వర్షాలు లేకపోవడంతో ఈసారి పంటల సాగు ఏ విధంగా సాగుతుందోనని ఆందోళన చెందిన రైతుల్లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో హర్షం వ్యక్తమవుతోంది. చెరువులు, వాగులు, వంకలు వర్షం నీటితో జలకళను సంతరించుకున్నాయి. కొన్ని చోట్ల చెరువులు మత్తడి దూకుతున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో సోమవారం 39 గేట్లను ఎత్తారు. అదే విధంగా నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వరద వస్తుండటంతో పూర్తిస్థాయి నీటిమట్టానికి ప్రాజెక్టులోని నీరు చేరుతోంది. దీంతో అధికారులు 7 గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు.

- ప్రాజెక్టులకు జలకళ.. రైతుల్లో హర్షం
- జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం
- శ్రీరాంసాగర్, నిజాంసాగర్ గేట్ల ఎత్తివేత
- వానాకాలం, యాసంగి సీజన్‌లకు ఢోకా లేనట్లే
- క్రమంగా నిండుతున్న చెరువులు

ఆయకట్టు నిండుగా.. సాగు పండుగ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, సీపీ, ఇతర అధికారులు

యూరియా, ఎరువులు సరిహద్దులు దాటొద్దు
- కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావులతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సీపీ సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో ఎరువుల నిలువలు అందుబాటులో ఉండేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక్క ఎరువు బస్తా కూడా అక్రమంగా జిల్లా సరిహద్దు దాటి వెళ్లకుండా గట్టి నిఘా కొనసాగించాలన్నారు. సొసైటీలలో ఎరువుల స్టాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రైవేటు విక్రయ కేంద్రాలను కూడా మండల వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా తనిఖీ చేసేలా చూడాలన్నారు. ఎక్కడైనా ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, నిర్ణీత ధరకంటే ఎక్కువ ధరకు విక్రయాలు జరపడం, ఎరువులను పక్కదారి పట్టించడం వంటివి గుర్తిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత వానాకాలంతోపాటు వచ్చే యాసంగి సీజన్ లో కూడా ఎరువుల కొరత నెలకొనకుండా ఇప్పటినుంచే ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు జిల్లాలో యూరియా పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టాస్క్‌ఫోర్స్ బృందాల తో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీరాంసాగర్, నిజాం సాగర్ ప్రాజెక్టులకు జలకళ

నిజామాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకునే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రాజెక్టులో 73 టీఎంసీల నీరు ఉంది. జిల్లాలోని చెరువులు సైతం క్రమంగా నిండుతున్నాయి. ప్రస్తుత వానాకాలం సీజన్‌తో పాటు వచ్చే యాసంగి సీజన్‌కు సైతం సాగు నీరుతో పాటు తాగునీరు అందించేలా ప్రాజెక్టులు నిండుగా ఉన్నాయి. ఈసారి పంటల సాగు సాఫీగా సాగే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో ప్రాజెక్టుల ద్వారా 3లక్షల 40వేలకు పైగా ఎకరాలలో పంటలు సాగు అవుతాయని అధికారులు అంచనాలు వేయగా ఇప్పటి వరకు 3లక్షల 12వేల ఎకరాలకు పైగా పంటల సాగు పూర్తయ్యింది.



నిండుకుండలా నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల కింద ఆయకట్టు ఇలా.

ఉమ్మడి జిల్లాకు ప్రధానంగా నిజాంసాగర్ ద్వారా సాగునీరు అందుతుంది. క్రమంగా నిజాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి నీరు రాకపోవడంతో గుత్ప, అలీసాగర్ ప్రాజెక్టులను రూపొందించి గోదావరి బ్యాక్ వాటర్ ద్వారా సాగునీరు అందిస్తున్నారు. గతంలో గుత్ప, అలీసాగర్ ఆయకట్టు నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ఉండేది. ఇప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కిందికి వచ్చింది. జిల్లాలో నిజాంసాగర్, అలీసాగర్, గుత్ప, రామడుగు ప్రాజెక్టు, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ లక్ష్మికాలువ, కాకతీయ కాలువల కింద 3లక్షల 40వేలకు పైగా ఎకరాలకు సాగునీరు అందుతుంది. నిజాంసాగర్ ద్వారా జిల్లాలోని ఆరు మండలాల

మిగతా 8వ పేజీలో...

గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య
- కందకుర్తి గోదావరి వంతెన పరిశీలన

8



కందకుర్తి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్ సాయిచైతన్య

పట్టాలెక్కనున్న మెడికల్ కాలేజ్
- కొత్త డైరెక్టర్లతో సీఎంసీ నిర్వహణ
- ప్రకటించిన చైర్మన్ షన్ముక లింగం
- తనను మోసం చేశారని శ్రీనివాస్ ఆరోపణ



మాట్లాడుతున్న షన్ముక లింగం

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కొద్దికాలంగా వివాదాస్పదంగా కొనసాగుతున్న డిచ్‌పల్లి సీఎంసీ మెడికల్ కాలేజ్ కొత్త డైరెక్టర్లతో నిర్వహించనున్నట్లు చైర్మన్ షన్ముక లింగం తెలిపారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 2024లో డిచ్‌పల్లిలోని సీఎంసీ మెడికల్ కళాశాల 200 కోట్లతో మళ్లీ ప్రారంభించి కొనసాగించేందుకు ఐఎంఎస్ ఆర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. ఈ విషయంలో ఐఎంఏ అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ అజ్జశ్రీనివాస్ తనకు 200 మంది డాక్టర్లతో నెట్‌వర్క్ ఉందని 30 మంది డాక్టర్లను నియమించారని కానీ వారు విధులకు రాకుండా రిజిస్టర్‌లో సంతకాలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా 30 మంది డాక్టర్లను, 20 మంది నర్సులు, 15 మంది పారామెడికల్ సిబ్బంది, 25 మంది అడ్మిన్ సిబ్బంది, 35 మంది డైలీ కార్మికులను నియమించారని తెలిపారు. మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, ఫార్మసీ నిర్వాహణ కోసం మూడు చెక్కులు రూ. 5కోట్లకు ఇచ్చారని, రూ.80లక్షలకు పైగా పరికరాలను

మిగతా 8వ పేజీలో...



పాఠశాలలో బోధన తీరును పరిశీలిస్తున్న జేడీ దుర్గాప్రసాద్

మోడల్ స్కూళ్ల తనిఖీ
- పాఠశాలలను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్

ఆర్మూర్/ ముప్కాల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లోని మోడల్ స్కూల్‌ను, బాల్కొండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు సరైన భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రతీ విద్యార్థిని శ్రద్ధతో బోధించాలని సూచించారు. ఈ సందర్భంగా తమకు ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు జేడీ దుర్గాప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్యామ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్, ఉపాధ్యాయ బృందం గణేష్, సుకుమార్, శ్రీనివాసరాజ్, దత్తాద్రి రవి, స్వామి విగ్నేష్, తదితరులున్నారు.

దృశ్యం.. ఒక కావ్యం
- అపురూప జ్ఞాపకాల దొంతరల మయం
- ఆధునిక సృజనాత్మక కళ.. ఫొటోగ్రఫీ
- గతాన్ని గుర్తు చేసేవే ఛాయాచిత్రాలు
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

మనోఫలకంపై చెరగని జ్ఞాపకాల గురుతులు ఎన్నో. చెరిగిపోయే తలపులు మరెన్నో. రెప్పపాటు కాలంలో జరిగిపోయే ఎన్నెన్నో జ్ఞాపకాలను శాశ్వతంగా పదిల పరిచే అవకాశం ఒక్క ఫొటోగ్రఫీకే ఉంది. 'కన్ను తెరిస్తే జననం, కన్ను మూస్తే మరణం.. రెప్ప పాటేగా ఈ జీవితం..' అన్నాడో కవి. అలాంటి రెప్పపాటు జీవితంలోని సుఖదుఃఖాలను కావ్యంగా నిలిపే ఫొటోగ్రఫీ.. మనిషి పుట్టుకకు ముందే వర్ణవర్ణాల బంధాన్ని ప్రారంభించి మమేకమైపోతోంది. ఉన్నది ఉన్నట్లుగా చూపడమే కాకుండా లేనిదీ ఉన్నట్లు చూపగలిగే మాయాజాలం ఫొటోగ్రఫీతోనే సాధ్యం. కళగా మొదలైన ఫొటోగ్రఫీ నేడు లక్షలాది మందికి జీవనోపాధిగా మారింది.

-స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్









టాస్క్‌ఫోర్స్‌లో 14 మంది బదిలీ

నిజామాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టాస్క్‌ఫోర్స్ విభాగంలో 14 మందిపై సీపీ సాయిచైతన్య బదిలీ వేటు వేశారు. గత కొద్దికాలంగా టాస్క్‌ఫోర్స్ విభాగంపై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సీపీ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ అంజయ్యను సీసీఆర్‌బీకి, ఎస్ఐ గోవింద్‌ను ఆర్మూర్‌కు, మరో ఎస్ఐ శివరాంను సీసీఆర్‌బీకి అటాచ్ చేశారు. సిబ్బంది యాకుబ్‌రెడ్డిని సీసీఆర్‌బీకి, లస్మన్నను భీంగల్‌కు, సుధీర్‌ను రేంజల్‌కు, అనిల్‌ను సీసీఎస్‌కు, రాజును బోధన్‌టౌన్‌కు, సచిన్‌ను భీంగల్‌కు, అన్వర్‌ను బోధన్‌కు, అనిల్, శ్రీనివాస్, సచిన్, సాయినాథ్‌లను ఏఆర్ హెడ్‌క్వాటర్స్‌కు అటాచ్ చేశారు. వీరి స్థానంలో కొత్తవారిని నియమించేందుకు సీపీ కార్యాలయంలో కసరత్తు జరుగుతోంది.

క్రైం సమాచారం

అదుపుతప్పి బోల్తాపడిన కంటైనర్



రెండు బాగాలుగా విడిపోయి నుజ్జునుజ్జయిన కంటైనర్

జక్రాన్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో సోమవారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో 44వ జాతీయ రహదారిపై అదుపు తప్పి కంటైనర్ వాహనం రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దీంతో ఆర్మూర్ నుంచి హైదారబాద్ వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామయింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై ఎండి మలిక్ రహమాన్ ఉటాఉటిన పోలీస్‌లతో ఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో కంటైనర్ వాహనం రెండు విభాగాలుగా విడిపోయి నుజ్జునుజ్జయింది. ఎస్సై, పోలీసులు రోడ్డుకు అడ్డంగా బోల్తాపడిన కంటైనర్ వాహనాన్ని జేసీబీ క్రేన్‌తో రోడ్డుపై నుంచి పక్కకి నెట్టించారు. ఆర్మూర్ నుంచి డిచ్‌పల్లి వైపు వెళ్తున్న వాహనాలను అర్గుల్ సర్వీస్ రోడ్డు మీదుగా హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద జాతీయ రహదారి మీదుగా వాహనాలను మళ్లించి తరలించారు. ఉత్తర ప్రదేశ్ నుంచి సీడ్ వడ్ల సంచుల లోడ్‌తో మేడ్చల్‌కు వెళ్తుండగా అర్గుల్‌వద్ద అదుపుతప్పి కంటైనర్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కు ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. దీంతో ఎస్సై మాలిక్ రహ్మాన్ పోలీసులు కలిసి జాతీయ రహదారిపై బోల్తా పడిన కంటైనర్ వాహనాన్ని తొలగించి వాహనాల రాకపోకలను క్లీయర్ చేశారు.

ఒకరికి రెండు రోజుల జైలుశిక్ష

ముప్కాల్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో ముప్కాల్ గ్రామానికి చెందిన అల్లాపూర్ సాయినాథ్ న్యూసెన్స్ చేయడం పట్ల అతనిపై కేసునమోదు చేసి ఆర్మూర్ సెకండ్ క్లాజ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా అతనికి రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు.

అక్రమంగా ఆసుక తరలిస్తున్నట్రాక్టర్ పట్టివేత

భీమ్‌గల్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి):పట్టణ కేంద్రంలోని కప్పల వాగు నుంచి ఆసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సం దీప్ తెలిపారు. సోమవారం సిబ్బందితో కలిసి భీమ్‌గల్ పరిధిలోని పహారా నిర్వ్హాస్తున్న క్రమంలో బడాభీమ్‌గల్ ఎక్స్ రోడ్డు ఏపీ 01ఏఏ2310 నంబర్ గల ట్రాక్టర్ ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని డ్రైవర్ సంతోష్‌ను విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్‌తో పాటు యజమాని శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

భూవివాదంలో ఆరుగురికి జైలు

నిజామాబాద్‌లీగల్/మోర్తాడ్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): భూవివాదంలో ఆస్తినష్టం కలిగించి కులం పేరుతో దూశించిన ఆరుగురికి ఐదేళ్ల సాధారణ జైలుశిక్ష విధిస్తూ నిజామాబాద్ రెండో అదనపు జిల్లా (ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ) కోర్టు న్యాయాధికారి టి. శ్రీనివాస్ సోమవారం తీర్పు చెప్పారు. పీపీ బంటు వసంత్ తెలిపిన వివారాల ప్రకారం.. మోర్తడ్ మండలంలోని రామన్నపేటకు చెందిన పోషయ్య కు.. చిన్నమ్మ, బాబాయికి పిల్లలు లేరు. వారి ఆలనాపాలనా పోషయ్య కుటుంబం చూపుకునేది. వారి మరణాంతరం వారి ఇంటి కోసం కోర్టును ఆశ్రయించగా కోర్టు పోషయ్యకు ఆస్తి చెందుతుందని తీర్పునిచ్చింది. బాజిరెడ్డి రమాకాంత్, అరిగెల జనార్ధన్, కోమనాపల్లి మల్లేష్, పాలెం గంగాధర్, కాకి విజయ, కుంటం రాధ 2015 జూన్19న ఇంటిని కూల్చే ప్రయత్న చేశారు. అడ్డుకున్న పోషయ్యను కులంపేరుతో దూషించి, ఇంటిని ధ్వంసం చేశారు. దీంతో మోర్థాడ్ పోలీసులకు పోషయ్య ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేయగా, న్యాయాధికారి మొదటి ముగ్గురికి 5ఏళ్ల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.5000 జరిమనా, తర్వాతి ముగ్గిరికి 5ఏళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.3000 జరిమనా విధిస్తూ తీర్పుచెప్పారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నవీపేట,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో బోదాసు ఎల్లయ్య(50)అనే వ్యక్తి చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఎల్లయ్య చెరువులో తామర పూలను తెంపి విక్రయించే వాడని ఈ నెల 10న చెరువుకు వెళ్లి అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదని అన్నారు. సోమవారం స్థానిక రైలు పట్టాల సమీపంలో ఉన్న కుంట వద్ద ఎల్లయ్య దుస్తులు కనిపించగా మధ్యాహ్నం అతడి మృతదేహం నీటిలో తేలిందని పేర్కొన్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉందని, మృతుడి భార్య గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండెపోటుతో లెక్చరర్ మృతి

కోటగిరి,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి):కోటగిరి ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో వృక్షశాస్త్రం లెక్చరర్‌గా పని చేస్తున్న సంతోష్ గుండెపోటుతో మృతి చెందాడు.నవీపేట మండలం అభంగపట్నం గ్రామానికి చెందిన సంతోష్ కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2010నుండి లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. చికిత్సనిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కుతరలించారు.హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా తెలిపారు. లెక్చరర్ మృతి పట్ల అధ్యాపకులు సంతాపంవ్యక్తం చేశారు.

చేపల వేటకు వెళ్లి నిండు ప్రాణం బలి

రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అంటూ కుటుంబీకుల ధర్నా

నసురుల్లాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నస్రుల్లాబాద్ మండలంలో దుర్కి గ్రామ మాంధారి చెరువు అలుగులో వేటకు వెళ్లి ఓ వ్యక్తి మరణించిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే దేశాయి పేట గ్రామానికి చెందిన గుడిసె రాజు (28) సోమవారం ఉదయం అలుగులో చేపలు పట్టడానికి వెళ్ళాడు. 765 డి జాతీయ రహదారులు జరుగుతున్న నేపథ్యంలో మొరం వేసి నూతన రోడ్డును నిర్మించారు. అలుగు కోసం పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పైప్‌లైన్ మీద నుండి మొరం కొట్టుకుపోయింది.. దీనితో గమనించని మృతుడు చేపల కోసం అలుగులోకి దూకగా నీటి ఉధృతానికి పైపైన్ కింద చొచ్చుకు పోయి ఇరుక్కుపోయారు. దీంతో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పోలీసులు గజ ఈతగాళ్లు వచ్చి జెసిబి సహాయంతో పైప్‌లైన్ తొలగించగా మృతుడి శవం లభ్యమైంది. 765డి కాంట్రాక్టర్ రోడ్డు పనులు నత్తనడగాన సాగడం వలననే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబీకులు, గ్రామస్తులు కాసేపు ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సముదాయించగా శాంతించారు. ఎస్ఐ రాఘవేంద్ర మృతుడి భార్య గుడిసె అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఓ కూతురు, భార్య ఉంది.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

నసురుల్లాబాద్,ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన జల్లా నరసింహులు (57) ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జల్లా నర్సింలు కాంశెట్ పల్లి గ్రామ కల్లు దుకాణంలో కూలి పని చేసేవాడని, కూలి పని ముగించుకుని ఆదివారం రాత్రి సైకిల్ పై ఇంటికి తిరుగు ప్రయాణమై వెళుతున్న సమయంలో నసురుల్లాబాద్ నుండి బాన్సువాడ వైపు వెళ్తున్న వాహనం వెనుక నుంచి వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.. నర్సింలు భార్య జల సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా మృతుడికి ఒక కొడుకు ఉన్నాడు.

తెలంగాణ ఛత్రపతి సర్వాయి పాపన్న

- ఘనంగా జయంతి ఉత్సవాలు
- మహనీయుడి విగ్రహాలకు పూలమాలలు



నందిపేటలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు



పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న కలెక్టర్



భిక్కనూరు..



వేల్పూర్‌లో ..



మోర్తాడ్‌లో ..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి నిర్వహించారు. గౌడ సంఘ నాయకులు వక్తలు మాట్లాడుతూ.. సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ 375వ జయంతి నిర్వహిస్తూ పాపన్న చేసిన సేవలను కొనియాడారు. మొగల్ రాజులతో పోరాడి బహుజనుల అభివృద్ధి కోసం పోరాడారని గుర్తు చేశారు.

నందిపేట/ఆర్మూర్/డొంకేశ్వర్/ఆర్మూర్‌టౌన్/ వేల్పూర్/మోర్తాడ్/సాలూర/ రెంజల్/ జక్రాన్‌పల్లి/ నవీపేట/ ముప్కాల్/భిక్కనూరు/పెద్దకొడప్‌గల్‌కామారెడ్డిటౌన్/కామారెడ్డిరూరల్/దోమకొండ,(బీబీపేట)/పాల్వంచ/పిట్లం/ఎల్లారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం లోని ఆర్మూర్ బైపాస్ రోడ్డులో అంబేడ్కర్ చౌరస్తా వద్ద సోమవారం పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సార్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ సర్వాయి దక్కన్ సామ్రాజ్యాన్ని పరిపా లించిన పాలకుల్లో రెండవ స్థానంలో నిలిచారని, గౌడ్ కులస్తుల అభివృద్దికే కాకుండా బహుజనులందరి అభివృద్ధికి ఆయన కృషి చేశారని వివరించారు.



నివాళులు అర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు



బాల్కొండలో..



దోమకొండలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



ఎల్లారెడ్డిలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



విగ్రహానికి పూలమాలలు వేస్తున్న గౌడ సంఘం

నిలిచిన రాకపోకలు



రాణంపల్లిలో కోతకు గురవుతున్న చెరువు



రోడ్డు పై చెట్టును తొలగిస్తున్న వీడీసీ సభ్యులు

ఆర్మూర్/ వేల్పూర్/ రుద్రూరు/ నవీపేట/ మద్నూర్/ పిట్లం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని శివారు కాలనీలో కాలనీవాసులకు ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్ల గుంతలు పడి వర్షపు నీరు నిలవడంతో బురద కారణంగా రాకపోకలకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. 2018 పెర్కిట్, మామి డిపల్లి, కొటార్మూర్ గ్రామాలు ఆర్మూర్ మున్సిపల్‌లో విలీనమైన వారి ఇక్కట్లు తొల గడం లేదని వాపోతున్నారు.ఆర్మూర్ పట్టణంలో, పాత జాతీయ రహదారిపై కొంతవరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు.కానీ శివారు కాలనీలో అభివృద్ధి అలాగే ఉంది. పెర్కిట్ గురడిరెడ్డి సంఘం ముందు నుంచి హౌజింగ్ బోర్డు మీదుగా జిరాయత్‌నగర్ వరకు బీటీ రోడ్డు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొంత వరకే పెర్కిట్ సొసైటీ వరకే రోడ్డు వేసి అసంపూర్తిగా ఉంచారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పెర్కిట్, మంథని, దేగాం గ్రామస్థులకు బాల్కొండ, నిర్మల్, మెట్‌పల్లి వైపు వెళ్లడానికి సమీప దారి అవుతుంది. ఎంతో సౌకర్యంగా ఉంటుంది. బీటీ రోడ్డు వేయకపోవడంతో మట్టి రోడ్డుపై గుంతలు పడి వాహనాలకు ఇబ్బందిగా మారింది.

అధ్వానంగా రోడ్లు..

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామాలలో శివారు కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా తయార య్యాయి. అధిక భాగం ఇప్పటికి మట్టి రోడ్లే దర్శనం ఇస్తున్నాయి. వర్షాలకు గుంతలు పడి నీరు నిలిచి కాలనీ వాసుల రాకపోకలు అసౌకర్యంగా మారింది. మామిడిపల్లి శివారులోని సరస్వతి నగర్, ఆదర్శ నగర్, శ్రీరామ కాలనీ, యోగేశ్వర కాలనీ, పెర్కిట్ శివారులోని తిరుమల కాలనీ, శ్రీనివాస నగర్, విద్యానగర్ కాలనీలతో పాటు పలు ప్రాంతాల్లో రోడ్లు అధ్వారంగా తయార య్యాయి. దీంతో గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

గత ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు రోడ్డుపై అడ్డుగ పడివున్న చెట్టును వేల్పూర్ ఎస్సై సంజీవ్ సూచన మేరకు జాన్కంపేట్ విడిసి సభ్యులు తొలగించి రాకపోకలకు సౌకర్యం కల్పించారు.

కోతకు గురైన రాణంపల్లి చెరువు కట్ట

రుద్రూరు మండలంలోని రాణంపల్లి ఊర చెరువు నిండుకుండలా మారడంతో కట్ట కోతకు గురైంది. గమనించిన స్థానికులు అధికారులకు తెలియజేయగానే స్పందించి కోతకు గురవుతున్న కట్టను సరి చేశారు.

గోదావరిలో కొట్టుకుపోతున్న గేదెలను కాపాడిన జాలర్లు

మండలంలోని నాళేశ్వర్‌లో గోదావరిలో కొట్టుకుపోతున్న రెండు గేదెలను స్థానిక జాలర్లు కాపాడారు. గోదావరి తీరంలో గేదెలు మేతకు వెళ్లగా నది ప్రవాహం పెరగడంతో రెండు గేదెలు కొట్టుకుపోసాగాయి. దీంతో అక్కడే ఉన్న పెద్దబోయి సురేష్, శ్రీధర్ అనే జాలర్లు తెప్పల పై వెళ్లి నదిలో కొట్టుకుపోతున్న గేదెలను ఒడ్డుకు చేర్చారు. దీంతో రైతులు అభినందించారు.

మద్నూర్ మండలంలో నీట మునిగిన పంటలు...

ఉమ్మడి మద్నూర్ మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల సోయా పంట నీట మునిగిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలం నుంచి గోజేగావ్ వెళ్ళే బ్రిడ్జిపై వరద నీళ్ల భారీగా ప్రవహించడంతో గోజే గావ్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దతడుగు జుక్కల్ మధ్య రోడ్డుపైనుంచి వాగు ప్రవహించడంతో అధికారులు జుక్కల్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. డోంగ్లి మండలం వాడి గ్రామం వాగు ప్రవహించడంతో లింబూర్ వాడి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కుర్లా గ్రామంలో వరద నీళ్ల రావడంతో అంగన్ వాడి కేంద్రం చుట్టూ నీళ్ల నిలిచిపోయాయి. ఉమ్మడి మద్నూరు మండలం తాసిల్దార్ ముజీబ్ ఎంపీడీవో రాణి, వ్యవసాయ అధికారి రాజు ఆయా గ్రామాలను తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

పిట్లం-నారాయణఖేడ్ రాకపోకలు బంద్

మండలంలో బారి వర్షాలకు ఒక్క సారిగా వరద నీరు కాకివాగుకు చెరడంతో బ్రిడ్జిపై నుండి వరద నీరు ఉధృక్తంగా ప్రవహించడంతో పిట్లం-నారాయణఖేడ్ గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి.సోమవారం ఉదయం నుండి మండల స్థాయి అధికారులు వాగులు వద్ద సిబ్బందిని అప్రమత్తంగా ఉంచారు.ఎంపిడిఓ రఘు, కార్యదర్శి బలరాం, పోలీసులు కాకివాగు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహం ఉండడంతో రోడ్డుకు అడ్డంగా టాక్టర్‌లు పెట్టి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండ ముందస్తు జాగ్రతలు చెపట్టడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చెస్తున్నారు.మండలంలోని చెరువులు, కుంటలు, వాగులు, వంకలు బారి వర్షానిక పోంగి పోర్లుతున్నాయి.



రైటప్:21బిఎన్‌పి18: నాళేశ్వర్ గోదావరిలో కొట్టుకుపోతున్న గేదె



తిమ్మనగర్‌లో బ్రిడ్జిపై నుండి పొంగి పోర్లుతున్న వరద నీరు

డీజే సౌండ్ బాక్సులకు అనుమతి లేదు



నందిపేట శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడతున్న ఎస్ఐ శ్యామ్ రాజ్

నందిపేట/ముప్కాల్/నవీపేట/ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన ఉత్సవాలలో డీజే సౌండ్ బాక్సుల ఏర్పాటుకు అనుమతి లేదని ఎస్ఐ శ్యామ్ రాజ్ సోమవారం నందిపేట పోలీస్ స్టేషన్ వందర ఉన్న పద్మశాలి కళ్యాణ మండపంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశం తెలిపారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ డీజేలు పెడితే వాటిని స్వాధీనం చేసుకొని కోర్టుకు అప్పజెప్పుతామని,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ వివిధ యువజన సంఘాల సభ్యులు, గణేష్ మండళ్ళ నిర్వాహకులు తధితరులు ఉన్నారు.

వినాయక చవితి పండగ నేపథ్యంలో మండపాల వద్ద, నిమజ్జనం వేళ డీజేలకు అనుమతి బాల్కొండ పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వహకులతో శాంతి సమావేశంలో ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శైలేందర్, పోలీస్ బృందం పాల్గొన్నారు.

నవీపేట మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు డీజేలు పెట్టకూడదని ఎస్ఐ తిరుపతి తెలిపారు. కాద ఇష్టాను సారంగా పెడితె చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హజరుకానున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు సమావేశానికి సకాలంలో హజరుకావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం

వేల్పూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ బాధితుడు వేల్పూర్‌కు చెందిన నిషాద్ బేగాం కుమారుడు అబుబాకర్ కుటుంబానికి వేల్పూర్ హెల్పింగ్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 10వేల ఆర్థిక సహయం అందజేశారు. అబుబాకర్ కిడ్నీ సమస్యతో హైదారబాద్‌లో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్సకు ఐదులక్షలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో పేద కుటుంబానికి చెందిన నిషాద బేగం కుటుంబానికి హెల్పింగ్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

అర్గుల్ లో ఘనంగా చెన్నారాయుడు పల్లికి సేవా

జక్రాన్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి):మండలంలోని అర్గుల్ గ్రామంలో సోమవారం సాయంత్రం చెన్నారాయుడు పల్లికి సేవను భక్తులు, గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అనంతరం చెన్నారాయుడు పల్లికి సేవను ఊరేగింపు నిర్వహించగా భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ రాజేశ్వర్, క్యాషియర్ రవీందర్, విడిసి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఒకే చోట ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు



ఒకే చోట ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు

మోస్రా,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలం చింతకుంట శివారు అటవీ ప్రాంతంలో కొలువైన సిద్దేశ్వర ఆలయం రుక్మిణి విఠలేశ్వర ఆలయాన్ని సోమవారం మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఏనుగు రవీందర్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఒకే ఫొటోలో కనిపించి ప్రత్యేక పూజలు చేసి కాగడ హారతిలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు



పునరావాస కేంద్రానికి తరలింపు

ఎడపల్లి,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన ఐదు నివాసపు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతినడంతో వారిని గ్రామంలో ఏర్పాటు చేసిన పాఠశాలలోని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన దూళి పాల లింగయ్య, బుడ్డ చిన్న అబ్బయ్య, పెంట చిన్న సాయిలు, కుమ్మరి భూమయ్యలకు చెందిన నివాసపు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిని కూలిపోవడంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. వర్షాలు ముగిసే వరకు ప్రభుత్వ పాఠశాలలో ఉంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

వేల్పూర్ ,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షయ వ్యాధి గ్రస్తులకు స్థానిక వైద్యాధికారి మీనా ఆధ్వ ర్యంలో న్యూ ట్రిషన్ కిట్లను సోమవారం పం ిణీ చేశారు. ఈ కార్యక్రమలో సూపర్ వైజ ర్లు గౌస్, పీహెచ్ఎవో నారాయణ, సూపర్ వైజర్లు ఎస్తేరు, తబితలు ఉన్నారు.

ముగిసిన హరినామ సప్తాహ

మోస్రా,ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతకుంట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన నవనాథ్ సిద్దేశ్వర ఆలయం నవనాథ్‌లు గోరక్ నాథ్, జలంధర్ నాథ్, చరపట్ నాథ్, ఆప బంఘన నాథ్, కానిషా నాథ్, మంచిందర్ నాథ్, దారంగి నాథ్, రేవనాథ్, చర్తినాథ్, విఠల్ రుక్మిణిబాయి ఆలయంలో శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణ మాసం సప్తాహ ముగింపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనవాయితీగా వస్తున్న పండుగను చింతకుంట, తిమ్మాపూర్ గ్రామస్థులు సమిష్టిగా కలిసి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, ఏనుగు రవీందర్ రెడ్డిలు ఆలయాన్ని సందర్శించారని ఆలయ కమిటీ సభ్యులు, అధ్యక్షులు కురుమంగలి లింగన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అక్కమొల్ల సాయిలు, సెక్రటరీ రాములు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సత్యనారాయణ, దయానంద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కోర్వ గంగాధర్, గిరీషం రెడ్డి, రాంరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో సైన్స్ దినోత్సవం

జక్రాన్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సైన్స్ దినోత్సవం నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డులు

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్ భవన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల శ్రీధర్, జెస్సు అనిల్ న్యాయవాదులకు హెల్త్ కార్డులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసొసియేషన్ కోశా ధికారి గజ్జెల చైతన్య, న్యాయవాదులు లోక భూపతిరెడ్డి, కే. గంగారెడ్డి, వి. జగదీశ్వ ర్‌రెడ్డి, ఎస్ శ్రీధర్, క్రిష్ణపండిత్, చిల్కా కిట ్యయ్య, జగ దీష్, తాజుద్దిన్, జగన్, జీవన్, అశోక్, మో హన్ తదితరులు పాల్గొన్నారు.

షీటీంను ఆశ్రయించండి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై

వేల్పూర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఈవ్ టీజింగ్ వేధింపులకు గురైతే పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన షీటీంకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సంజీవ్ సోమవారం సూచించారు. షీటీం నెంబర్ 87126 59795, లేద 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో కేజీబీవీ ప్రత్యేకాధికారణి వినోద, సబ్ డివిజన్ షీటీం కానిస్టేబుల్‌లు విఘ్నేష్, సుమతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.


రుద్రూర్ బొప్పాపూర్ మధ్యన రోడ్డు


నిండుకుండలా మారిన మంజీర నది


మంజీరలోకి వదులుతున్న కౌలాస్‌నాలా ప్రాజెక్టు నీరు


బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న మంజీర వరద

ఉమ్మడి జిల్లాలో
ఉప్పొంగిన వరద

- నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ఎడతెరపి లేని వాన
- ప్రాజెక్టుల్లోకి భారీగా చేరుతున్న వరద
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- అప్రమత్తమైన ఆదేశాలు జారీ చేసిన ఉన్నతాధికారులు

ఉమ్మడి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత వారం రోజులుగా ఎడతెరిపి లేని వానతో ప్రాజెక్టుల్లో భారీగా వరద రావడంతో నిజాంసాగర్,శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల గేట్లను ఎత్తివేశారు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.


నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్న దృశ్యం


హంగర్గలో పంట పొలాల్లోకి చేరిన వరద నీరు

నిజాంసాగర్ /బోధన్/ సాలూర/ కోటగిరి/ నాగిరెడ్డిపేట/ పెద్ద కొడప్‌గల్/ మద్నూర్/ జుక్కల్/ ఎడపల్లి/ మహమ్మద్‌నగర్/ మెండోర, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులో నికి భారీ వరద నీరు వస్తుండటంతో నీటి పారుదల శాఖ అధి కారులు సోమవారం తెల్లవారుజామున ప్రాజెక్టు వీఆర్ నెంబర్ ఐదులోని ఏడు గేట్ల నెత్తి నీటిని మంజీరా నదిలోనికి వదిలి వేస్తున్నారు. మంజీరా వెంటా ఉ ధృతంగా వరద నీరు వస్తూ ఉండటంతో వీఆర్ నెంబర్ నాలుగు లోని ఆరు గేట్లను ఎత్తి వరద గేట్ల ద్వారా ఒక లక్ష 25 వేల క్యూ సెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదిలి వేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు 17.802 టీఎంసీలకు గాను 15.307 టీఎంసీల నీటిని ప్రాజె క్టులో నిలువ ఉంచుతున్నారు. సింగూరు ప్రాజెక్టులోనికి ఎగువ నుంచి వరద నీరు వస్తు ఉండటంతో ఈనెల 13వ తేది నుంచి క్రమేపిగా ఐదు క్రషర్స్ గేట్ల ద్వారా 43 వేల 634 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలో వదలడంతో నిజాం సాగర్‌లోనికి వరద నీరు మరింత ఉధృతంగా మంజీరా వంటా వచ్చి చేరుతుంది. సింగూరు ప్రాజెక్టులో 29.917 టీఎంసీలకు గాను 19.917 టీఎంసీల నీటిని నిల్వ చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రమాద అంచుకు చేరడంతో నీటి పా రుదల శాఖ ఎన్‌డీఎస్‌ఏ ఇంజనీరింగ్ అధికారుల బృందం సిం గూరు ప్రాజెక్టులో 17 టీఎంసీల నీటి నిల్వలే నిల్వ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు ఎగువ ప్రాంతం నుంచి వచ్చే వరద నీటిని క్రష్ట్ జెన్కో గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తు న్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి భారీ వరద నీరు రావడంతో అధికార యంత్రాంగం 13 గేట్లు ఎత్తి వేయడంతో ఉభయ జిల్లాల సందర్శకులతో ప్రాజెక్టు రహదారులు కిటకిటలాడాయి. ప్రాజెక్టు వరద గేట్ల వద్దకు వెళ్లకుండా పోలీసులు సందర్శకులను నిషేధించారు. బోధన్/సాలూరలో కురుస్తున్న భారీ వర్షాలకు జన జీవనం స్తంభించిపోయింది. బోధన్ మండలంతో పాటు సాలూర తదితర డివిజన్‌లోని అన్ని మండలాల్లో వాగులు, వంకలు ఉప్పొంగిపోయాయి. హంగర్గ శివారులో పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరి పంటలు దెబ్బతిన్నాయి. శనివారం ఉదయం నుంచి గతమూడురోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొర్లడంతో పాటు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.సాలూర అంతర్రాష్ట్ర బ్రిడ్జి వద్ద ఉన్న కింద బ్రిడ్జిపై నుండి మంజీర పొంగిపొర్లింది.

● అధైర్య పడవద్దు ఆదుకుంటాం: బోధన్ ఎమ్మెల్యే

కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.పట్టణంలోని పలులోతట్టు ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు పర్యవేక్షించారు. కోటగిరి, పోతంగల్ మండలాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. కోటగిరి మండలంలో 145.2మి.మీటర్ల వర్షపాతం నమోదు కాగా పోతంగల్ మండలంలో 104.2మి.మీ వర్షపాతం నమోదైంది. ఆదివారం రాత్రి నుంచి మంజీర నదికి వరద పెరగడంతో పాటు సోమవారం మధ్యాహ్నం వరకు బ్రిడ్జిని తాకే విధంగా వరద ప్రవాహం కొనసాగింది. లోతట్టు ప్రాంతాలన్ని జలమయయ్యాయి. భారీ వర్షానికి సుంకిని, బోధన్ రహదారి అధ్వానంగా మారి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. మండలంలోని యాద్గార్ పూర్, వల్లభాపూర్ చెరువుల అలుగులు వెళ్లాయి. ఉమ్మడి మండలాల్లో ఆయా శాఖల అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నాగిరెడ్డిపేటలో కురు స్తున్న భారీ వర్షాల కారణంగా, సింగూరు ప్రాజెక్టు నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టుకు అధికారులు విడుదల చేస్తుండ డంతో మంజీరా నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో నాగిరెడ్డి పేట మండలంలోని మంజీరా నది పరివాహక ప్రాంతానికి చెందిన వివిధ గ్రామాల్లో వరి పంటలు నీటమునిగాయి. పోచారం ప్రాజెక్టు పొంగి పొర్లుతూ ప్రాజెక్టు కట్టపై నుంచి వరద నీరు అలుగు పారుతూ మంజీరా నదిలోకి వెళుతుండడంతో మంజీరా నది వరద నీటితో ఉప్పొంగి ప్రవహి స్తోంది. పంటలు ముంపుకు గురైన రైతులు ఆందోళన చెందొద్దని నీట మునిగిన పంట పొలాలు త్వరగా తేలేందుకు ఎమ్మెల్యే తీవ్ర కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.పెద్ద కొడప్‌గల్ మండలంలో ఆది వారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు భారీగా వర్షం కురిసింది.భారీగా కురిసిన వర్షానికి మండలంలోని విఠల్‌వాడీ తాండ వద్ద గల వాగుకు వరదనీరు పోటెత్తడంతో వంతెన కూలిపోయింది. దీంతో విఠల్‌వాడీ- విఠల్‌వాడీ తండా, లింగంపల్లి గ్రామాల మధ్యన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం పూట వంతెనను దాటకుండ పోలీసులు, రెవిన్యూ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో వరదలు వచ్చి ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. వేల ఎకరాల సోయా పంట నీట మునిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్నూర్ మండలం నుంచి గోజేగావ్ వెళ్లేలో లెవెల్ బ్రిడ్జిపై వరద నీళ్లు భారీగా ప్రవహించడంతో గోజే గావ్ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. రాణా కలాన్ గ్రామ శివారులో ఉన్న అలీసాగర్ రిజర్వాయర్‌లోకి అధికంగా వర్షపు నీరు రావడంతో సోమవారం ఇరిగేషన్ అధికారులు స్పందించి రెండు గేట్లనుఎత్తి దిగువకు నీరు వదిలారు. జుక్క ల్ మండలం కౌలాస్ నాలా ప్రాజెక్టు పూర్తిగా నీరు నిండడంతో సోమవారం రోజు ఐదు గేట్ల ఎత్తి మంజీరాలోకి నీరు వదిలిన అధికారులు కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసినందున కౌలాస్‌నాలాప్రాజెక్టు నీటిమట్టం పూర్తిస్థాయి లో నిండడంతో సంబంధిత అధికారులు మంజీరా నదిలోకి గేట్లు ఎత్తి అవుట్ అవుట్ ఫ్లో 12,627 టీఎంసీల నీరునదిలోకి వదిలినట్లు అధికారులు తెలిపారు. మహమ్మద్‌నగర్ మండలంలోని సింగితం రిజర్వాయర్‌కు ఎగువ నుంచి నీరు వచ్చి చేరడంతో నిండుకుండను తలపిస్తుంది.

ఎస్సారెస్పీని సందర్శించిన సబ్ కలెక్టర్

మెండోరలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ఆర్మూర్ సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేయడంతో ప్రాజె క్టును సందర్శించి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో ఔట్ ఫ్లో వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తే అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తు గేట్ల ద్వారా నీటిని ఎక్కువగా వదిలినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు


విఠల్‌వాడీ తండా వద్ద తెగిపోయిన వంతెన


అలీసాగర్ గేట్లు ఎత్తివేసిన దృశ్యం


గోజేగావ్ గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు


బంజారా గ్రామం వద్ద మంజీరా నీటితో నీట మునిగిన పంటలు


పెద్ద తడుగూర్ జుక్కల్ రహదారి నిలిపివేసిన దృశ్యం


ప్రాజెక్టును సందర్శిస్తున్న ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా


పోతంగల్ వద్ద మంజీర నదికి కొనసాగుతున్న వరద


గుల్గస్తి గేటు వద్దనే నీటిని అస్వాదిస్తున్న సందర్శకులు


రామారెడ్డి గంగమ్మ వాగు బ్రిడ్జిపైకి వెళ్లేందుకు పోసిన మొరం


సింగితం రిజర్వాయర్ అలుగు పారుతున్న దృశ్యం

ఎస్సారెస్పీ గేట్ల ఎత్తివేత

- గరిష్ట స్థాయికి చేరిన ప్రాజెక్టు నీటిమట్టం
- ప్రాజెక్టులోకి భారీగా చేరిన వరద
- 34 గేట్ల ఎత్తివేత
- నీటిని విడుదల చేసిన ప్రాజెక్టు అధికారులు


నీటిని విడుదల చేస్తున్న ప్రాజెక్టు ఎస్‌ఈ, ఈఈ


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

మెండోర,ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): శ్రీరాం సాగర్ ప్రాజెక్టు ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో ప్రాజెక్టు నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరడంతో ఎస్సారెస్పీ 34 గేట్లను ఎత్తివేయడంతో గోదావరిలో నీరు పరవళ్లు తొక్కింది. సోమవారం ఉదయం పదకొండు గంటలకు ప్రాజెక్టు ఎస్‌ఈ శ్రీనివాస్‌రావు గుప్తా , ఈఈ చక్రపాణి ప్రాజెక్టు అధికారులు గేట్ల వద్ద ప్రత్యేక పూజలు చేసి గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. ఉదయం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 1 లక్ష 51.931 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో అధికారులు 9 గేట్ల ద్వారా 25వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేసారు. గంట గంటకు వరద ఉధృతి ఎక్కువగా రావడంతో ప్రాజెక్టు 24 గేట్లను ఎత్తివేశారు. 24 గేట్ల ద్వారా 75వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసారు. సాయంత్రం ప్రాజెక్టు 34 గేట్లను ఎత్తి 1 లక్ష 25వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలారు. ఎస్కేప్ గేట్లను ఎత్తి ఐదు ఎస్కేప్ గేట్ల ద్వారా 3300 క్యూసెక్కులు, కాకతీయ కాలువ ద్వారా 4700 క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. వరద కాలువ ద్వారా 18వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం 1089.00 అడుగుల (74 టీఎంసీల నీటి నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుండి గేట్ల ద్వారా నీటి విడుదల పూజ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు వంశీ, రవి, గణేష్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం పడితే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

● కన్నాపూర్ చెరువు వాగుతో ఇబ్బందులు

రామారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మారిన ఎమ్మెల్యేలు మారిన మా అవస్థలు ఎవరు పట్టించుకోని స్థితిలో ఉన్నారని కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామస్తులు వాగును చూస్తూ కంటతడి పెట్టుకుంటున్నారు. కన్నాపూర్ రోడ్డుపై చెరువు వాగు రోడ్డుపై వర్షం నీరు వెళ్లడంతో రైతులకు , ఉపాధ్యాయులకు, చదువులు చదివే విద్యార్థులకు, రాకపోవులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో రామారెడ్డి మండల కేంద్రం మీదుగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్ళాల్సి వస్తుందని ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆవేదనతో ప్రజలు వాపోతున్నారు. రోడ్డు పై వర్షం నీరు వెళ్లడంతో వాహనాలను మూడు రోజుల పాటు వెల్లడంలేదని వాపోతున్నారు. ఇకనైనా జహిరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పట్టించుకోని బైపాస్ రోడ్డు వేయాలని రైతులు, ప్రజలు, మహిళలు, యువతీ యువకులు కోరుతున్నారు.

గంగమ్మ వాగు బ్రిడ్జిపై వాహనాలరాక పోకలు

రామారెడ్డి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కావడంతో గత వారం రోజులుగా బస్సులు, లారీలు, వాహనాలు నడుపుతున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హయాంలో మూడు కోట్ల 90 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టగా కాంట్రాక్టర్ పనిచేసిన వాటికి బిల్లులు సక్రమంగా రాకపోవడంతో చేతులు ఎత్తేసి వెళ్లిపోయారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు పనులు త్వరగా చేయించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

మోపాల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా క్రీడాకారులను ఎంపిక చేశారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. అండర్-11, 13, 15 విభాగాల్లో ఎంపికలను నిర్వహించారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కార్నాటి వాసు, కిరణ్‌కుమార్‌లు తెలిపారు. సింగిల్, డబుల్, మిక్స్‌డ్ డబుల్ విభాగంలో పోటీలు నిర్వహించి విజేతలను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు తెలిపారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలి: సీపీ

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని పోలీసు కమిషనర్ సాయి చైతన్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని అన్ని గణేష్ మండపాలకు సెక్యూరిటీ ఇవ్వడానికి పాయింట్ బుక్ ఏర్పాటు కోసం సమాచారం ఇవ్వాలని తెలిపారు. నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లు, అన్ని గ్రామాల్లోని ఆయా వీధులలో గణపతిని ప్రతిష్ఠించుకునే సంఘాలు, కాలనీలు సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకొని సమాచారం ఇవ్వాలని తెలిపారు. మండపాల నిర్వాహకులకు కొంత మంది స్వచ్ఛంద సేవకులు 24గంటల పాటు మండపాల్లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

సిర్పూర్ విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

మోపాల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిర్పూర్ ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థినులు రచన, మాధవి, మేఘనలు ఇటీవల వురిమల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కథారచన, కవిత పోటీలలో నాలుగు బహుమతులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం అభినందించారు. కాగా ఈ పోటీలలో రెండు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపిక

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వినోద్ నాయక్ తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో ఎం.మయాంక్ తేజ్, బాలికల విభాగంలో శీతల్ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఈనెల 22నుంచి సెప్టెంబర్ 2వరకు ఒరిస్సా రాష్ట్రం కటక్‌లో జరగనున్న 4వ సబ్‌జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ రమేష్ పవార్, అధ్యక్షులు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్‌లు అభినందించారు.

గ్రామ కార్యదర్శి కారు ధ్వంసం

మోపాల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్పోల్ గ్రామ కార్యదర్శి మోహన్ కారును గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత నాలుగు రోజుల నుంచి వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో కాలువలను చూడటానికి కారును గాంధీ విగ్రహం వద్ద పెట్టి వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై సుస్మిత తెలిపారు.

మున్సిపల్ వాహనం బోల్తా

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థకు చెందిన చెత్త సేకరించే వాహనం బోల్తా పడింది. నగరంలోని నాగారంలో గల 300క్వార్టర్స్ మూల మలుపు వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కన గుంతలో పడిపోయింది. నగరపాలక సంస్థకు చెందిన టాటా ఏస్ వాహనం మరమ్మతు నిమిత్తం వేరొక వాహనానికి టోచన్ కట్టుకుని తీసుకెళ్తుండగా మూల మలుపువద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన గుంతలో పడిపోయింది. డ్రైవర్‌కు చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు.

కబడ్డీ కోచ్‌కు సన్మానం

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): యువ తెలంగాణ ప్రో కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలలో శాతవాహన సైనిక జట్టుకు చీఫ్ కోచ్‌గా నియమితులైన డీఎస్ఏ కబడ్డీ కోచ్ ప్రశాంత్‌ను జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి పవన్‌కుమార్ ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని డీవైఎస్‌వో కార్యాలయంలో కోచ్ ప్రశాంత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో సిబ్బంది సురేష్, దాసు, ఫారుఖ్, రవీందర్, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

సిరికొండ: మండలంలోని కొండపూర్, పెద్దవాల్గోట్, సిరికొండ గ్రామాల్లో గౌడ సంఘం పెద్దలు, కాంగ్రెస్ నాయకులు సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. కొండపూర్ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు కిషోర్‌గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాకారం రవి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్రన్న పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెద్దవాల్గోట్ గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు మల్కగౌడ్ పాపన్న చిత్రపటానికి పూలమాల వేయగా సంఘం సభ్యులు నివాళులర్పించారు.

సీపీఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా పోస్టర్లను పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహన్‌రెడ్డి, కిషన్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు రాములు, నరేష్, భార్గవ్, శ్రీనివాస్, వరప్రసాద్, రాజరెడ్డి, రమేష్, సతీష్, రవీందర్ పాల్గొన్నారు.

ఫొటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీలకు ఫొటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నూర్‌జహాన్ మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద వర్షం సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో అంగన్‌వాడిలు ధర్నాలో పాల్గొన్నారని అన్నారు.

'ప్రజావాణి' ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

● కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తూ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ వినాయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్, అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్, ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చంగ్థియాన్ మావీ, జడ్పీ సీఈవో సాయగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీవో శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్‌లకు వినతులను సమర్పించారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

వర్షంలోనూ కాలనీ వాసుల ఆందోళన..

20ఏళ్లుగా దొడ్డి కొమురయ్య కాలనీలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నామని ప్రస్తుతం ఫారెస్టు అధికారులు స్థలం ఫారెస్టుశాఖకు చెందినదని చెప్పి ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వందకుపైగా కాలనీవాసులు సోమవారం కలెక్టరేట్ ఎదుట వర్షం పడుతుండగానే ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాలను మంజూరు చేసిందని ఆర్డర్లు కూడా వచ్చాయని ఇంటి నిర్మాణం కోసం వెళితే అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. వెంటనే కలెక్టర్ తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పింఛన్ ఇప్పించాలి..

ఐదు సంవత్సరాల నుంచి కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా పింఛన్ ఇవ్వడం లేదంటూ సయ్యద్ అసద్ తల్లిదండ్రులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. నగరానికి చెందిన సయ్యద్ అసద్ 13సంవత్సరాల వయస్సు ఉన్న నడవలేని స్థితిలో ఉన్నాడని, జెన్యులోపంతో బాధపడుతున్నాడని పేర్కొన్నారు.

వీఆర్‌ఏలను వేధింపులకు గురిచేస్తే సహించేది లేదు..

నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏలను వేధింపులకు గురిచేస్తే సహించేది లేదని ఉమ్మడి జిల్లాల బీఎల్‌టీయూ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు సబ్బని లత హెచ్చరించారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రెండు సంవత్సరాలుగా కార్పొరేషన్‌లో వివిధ సెక్షన్‌లలో 60మంది వీఆర్‌ఏలు విధులు నిర్వహిస్తున్నారని, వారిలో 14మంది మహిళలు రెండు సంవత్సరాలుగా ఇంజనీరింగ్ సెక్షన్‌లోని గార్డెన్స్‌లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వారిని శానిటేషన్ సెక్షన్‌లోకి బదిలీ చేశారన్నారు. 14మందిని యథాస్థానంలో నియమించాలని డిమాండ్ చేశారు.

ఆర్‌సీవో కార్యాలయాలు ఏర్పాటు చేయాలి..

జిల్లా కేంద్రంలో గురుకులాలకు సంబంధించిన ఆర్‌సీవో కార్యాలయాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్‌సీవో కార్యాలయాలు రూరల్ ప్రాంతాల్లో ఉండటం వల్ల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మనోజ్, సాయికిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు నివేదికలు సమర్పించాలి: కలెక్టర్

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు మంగళవారం సాయంత్రంలోపు అన్ని శాఖల వారీగా నివేదికలను సమర్పించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమం సందర్భంగా సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖలకు చెందిన ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.

ఆయకట్టు నిండుగా.. సాగు పండుగ

(5వ పేజీ తరువాయి)

పరిధిలో 83వేల ఎకరాలకు సాగునీరు, అలీసాగర్, గుత్ప ద్వారా 93వేల ఎకరాలకు సాగునీరు, శ్రీరాంసాగర్ లక్ష్మికాలువ ద్వారా 25వేల ఎకరాలకు, కాకతీయ కాలువ ద్వారా 23 వేల ఎకరాలకు, రామడుగు ప్రాజెక్టు ద్వారా 6వేల 100 ఎకరాలకు, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ద్వారా 8300 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. జిల్లాలో మొత్తం 5లక్షల కు పైగా ఎకరాలలో పంటలు సాగు అవు తుండగా 3లక్షల 20వేల ఎకరాలకు వివిధ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందుతుంది. మిగిలిన 2లక్షల ఎకరాలలో బోరుబావుల ద్వారా పంటలు పండుతున్నాయి.

చెరువుల్లో నీటి నిల్వలు శాతాల వారీగా..

డివిజన్	మొత్తం	0-25శాతం	25-50శాతం	50-75శాతం
బోధన్	182	2	16	33
నిజామాబాద్	324	20	168	65
ఆర్మూర్	198	43	63	44
బాల్కొండ	292	78	129	78
మొత్తం	996	143	376	220

5లక్షల 14వేల ఎకరాలలో సాగు

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో ఇప్పటి వర కు 5లక్షల 14వేల 7 ఎకరాలలో పంటలు సాగు అయినట్లు వ్యవసాయ శాఖ అధికా రులు చెబుతున్నారు. గత ఐదు సంవత్స రాలుగా జిల్లాలో 4లక్షల 12వేల ఎకరాలకు పైగా యాసంగిలో వరినాట్లు వేస్తుండగా ఇప్పటి వరకు జిల్లాలో ఈ వర్షాకాలం 4లక్షల 26వేల 186 ఎకరాలలో వరిపంట సాగు పూర్తయ్యింది. గత వర్షాకాలం 4లక్షల 36వేల 101 ఎకరాలలో వరిపంట సాగు కాగా ఈ సారి 4లక్షల 37వేల 135 ఎకరాలలో వరిపంట సాగు అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇంకా 11వేల ఎకరాలలో వరిపంట సాగు కావాల్సి ఉంది. వర్షాలు కురుస్తుండటంతో రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో వరిపంట సాగు అయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబు తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 52వేల ఎకరాలలో మొక్కజొన్న పంటను వేశారు. 33వేల ఎకరాలలో సోయాబిన్, 1157 ఎకరా లలో పత్తి, 677 ఎకరాలలో ఎర్రజొన్న పం టలు వేశారు. ఉద్యానవన పంటల సాగు విషయానికొస్తే 23వేల 611 ఎకరాలలో పసుపు పంటను సాగు చేయగా, 1349 ఎకరాలలో ఆయిల్‌పామ్ పంటను వేసినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వరినాట్లు వేసేవారు కొనలు తెంచి వరినాట్లు వేసుకోవచ్చని ముదురునారు నాలుగైదు గెలలు దగ్గర దగ్గరగా నాటాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవిండ్ తెలిపారు. 25 శాతం యూరియా అదనంగా వేయాలని ఆయన సూచించారు.

50 సెంటీ మీటర్లపైనే వర్షపాతం

జిల్లాలో ఈ వర్షాకాలం 50 సెంటీమీటర్లపైనే వర్షం పడింది. 33 మండలాల్లో ఇప్పటి వరకు 20 మండలాల్లో సాధారణ వర్షపాతం, 3 మండలాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా ఇంకా 10 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు సరాసరి వర్షపాతం 3.2 సెంటీమీటర్లు నమోదు కాగా అత్యధికంగా రుద్రూర్‌లో 16.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కోటగిరిలో 14.4, వర్నిలో 11.3, పోతంగల్‌లో 10.2, బోధన్‌లో 7.3, ఎడపల్లి, మోస్రాలలో 5.3, చందూర్‌లో 5.5, రేంజల్‌లో 4.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

పూర్తిగా నిండిన 121 చెరువులు..

జిల్లాలో మొత్తం 1086 చెరువులు ఉండ గా ఇప్పటి వరకు 121 చెరువులు పూర్తిస్థాయిలో నిండాయి. 25 శాతం నిండి న చెరువులు 143, 50 శాతం లోపు నిండినవి 385, 75 శాతంలోపు నిండినవి 238, 100 శాతంలోపు నిండినవి 199 చెరువులు ఉన్నాయి.

అధికారులూ.. బీ అలెర్ట్..

● ఆర్మూర్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా

మెండోర, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ఆర్మూర్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటిని విడుదల చేయడంతో ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు ఇన్‌ఫ్లో ఔట్ ఫ్లో వివరాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తే అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తు గేట్ల ద్వారా నీటిని ఎక్కువగా వదిలినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో మైకుల ద్వారా చెప్పయ్యాలని సూచించారు. సబ్ కలెక్టర్ వెంట ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్‌రావు, గుప్తా, ఈఈ చక్రపాణి, తదితరులు ఉన్నారు.

కోతకు గురైన మట్టి రోడ్డు

● రాకపోకలకు తండా వాసులకు తప్పని ఇక్కట్లు

సిరికొండ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వర్థ్యాన్ తండా సమీపంలో ఉన్న వాగుపై నిర్మించిన వంతెన వద్ద ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద ప్రవాహం ఎక్కువ కావడంతో వంతెనకు అనుకుని ఉన్న మట్టి రోడ్డు కోతకు గురైంది. దీంతో దానికి సమీపంలో ఉన్న సాదుతండా, సుభాష్ తండాలకు రాకపోకలు ఇబ్బందిగా మారిందని తండా వాసులు వాపోతున్నారు. అడవిని ఆనుకుని ఉన్న ఈ వాగు పెద్ద వర్షం కురిసిన ప్రతీసారి ఇదే విధంగా ఉంటుందని గిరిజనులు చెపుతున్నారు. వంతెన లోలెవల్‌గా ఉండి, వెంట్ ఒకటె ఉండడం కారణంగా వరద వచ్చినప్పుడు రోడ్డు కోతకు గురవుతుందని తక్షణమే రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పందించి చర్యలు తీసుకుని శాశ్వత మార్గం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

రేషన్‌కార్డుల పంపిణీ

సిరికొండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండపూర్ గ్రామంలో రేషన్‌కార్డులను పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌కార్డు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న 233 మంది అర్హులకు కార్డులను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల బుచ్చన్న, ప్రశాంత్, సీనియర్ నాయకులు శ్రీధర్, కిషోర్‌గౌడ్, జగన్, జీవన్, సంజయ్‌గౌడ్, గౌసొద్దీన్, చంద్రగౌడ్ పాల్గొన్నారు.

ఆశావర్కర్లపై పనిభారం తగ్గించాలి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్లపై రోజురోజుకి పనిభారం మోపుతున్నారని వారిపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నగరంలోని చంద్రశేఖర్ కాలనీలోని పీహెచ్‌సీ వద్ద ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్స, శోభ, స్వప్న, మహాదేవి పాల్గొన్నారు.

పట్టాలెక్కనున్న మెడికల్ కాలేజ్

(5వ పేజీ తరువాయి)

కొనుగోలు చేసేందుకు చైర్మన్ అనుమతి లేకుండానే చెక్కులు ఇచ్చారని తెలిపారు. కంపెనీ లీగల్ నోటీసులు ఇచ్చి జూన్ 10న అజ్జ శ్రీనివాస్‌ను తొలగించినట్లు తెలిపారు. అనారోగ్య పరిస్థితుల వల్ల తాను ఆస్పత్రిలో చేరానని ఎక్కడికి పారిపోలేదని తెలిపారు. అజ్జ శ్రీనివాస్‌కు సీఎంసీ మెడికల్ కాలేజీకి ఎలాంటి సంబంధం లేదని సీఎంసీని తామే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇదే విషయమై సోమవారం సీఎంసీ మెడికల్ కళాశాలలో సీఎంసీ డైరెక్టర్ అజ్జ శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించి కళాశాల పునఃప్రారంభానికి చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్‌తో ఐఎంఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసర్చ్ చైర్మన్ షన్ముక మహాలింగం వంద కోట్ల ఒప్పందానికి కుదుర్చుకున్నట్లు నమ్మబలికి తనతో పాటు ఇతరులకు కళాశాలలో 5 శాతం పెట్టుబడులు పెడితే డైరెక్టర్‌ను చేస్తానని నమ్మించి తన వద్ద 5కోట్ల చెక్కును తీసుకున్నట్లు తెలిపారు.

మత్స్యకారులకు నాణ్యమైన చేపపిల్లల పంపిణీ

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మత్స్యకార్మికులకు మెరుగైన ఉపాధి, ఆర్థిక బలోపేతం కోసం నాణ్యమైన చేపపిల్లలను పంపిణీ చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో మత్స్యశాఖ పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి గాను 967 చెరువుల్లో 4.5 కోట్ల చేపపిల్లలను వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. కట్ల, రహు, బంగారు తీగ రకాల చేపపిల్లలను పెంచడం జరుగుతుందన్నారు. జిల్లాలో 398 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లోని 24వేల 71 కుటుంబాలకు ఆర్థిక బలోపేతం అయ్యేలా తోడ్పాటు అందించాలన్నారు. మత్స్యకార్మిక సంఘాల సభ్యులందరూ ఎన్ఎఫ్‌డీపీ పథకం కింద ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. డిచ్‌పల్లి, అర్సపల్లి ప్రాంతంలో నూతనంగా మంజూరైన చేపల మార్కెట్ సముదాయాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గణపతి, నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం నగరంలోని 4వ టౌన్ పరిధిలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 4టౌన్ పరిధిలోని 120 గణపతి మండపాలకు చెందిన 200 మంది సభ్యులు పాల్గొన్నారు. విగ్రహాలను పెట్టుకునే వారు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అందులో తప్పనిసరిగా విగ్రహం పెట్టే చోటు, సైజు పొందుపర్చాలన్నారు. విద్యుత్‌కు సంబంధించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఊరేగింపు సమయంలో విగ్రహంతో పాటు మండపానికి చెందిన సభ్యులందరూ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై గంగాధర్‌తో పాటు 200 మంది వరకు మండపాల సభ్యులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

● కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో

నగరంలోని వినాయక్‌నగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే బీసీలు ఏకమై పోరాడాలన్నారు. కార్యక్రమంలో దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, చంద్రమోహన్, గంగ కిషన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో

జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పాపన్న చిత్రపటానికి జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే సర్వాయి పాపన్న జయంతిని మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో గల పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు చొక్కం దేవీదాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చొక్క దేవీదాస్, నంది వినయ్ కుమార్, రాజన్న, బొడ్డు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

సబ్బండ వర్ణాల ఆరాధ్య దైవం సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఉపాధ్యక్షుడు అద్నాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్‌గౌడ్, ఆకాష్‌రెడ్డి, రాజుగౌడ్, ఇర్ఫాన్, భింగి శుభం, వంశీ, విష్ణు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

సర్వాయి పాపన్న జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం సలహాదారులు పెద్దివెంకట్రాములు అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లోగల సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన జయంతి సభలో మాట్లాడుతూ తెలంగాణ తొలి బహుజన విప్లవకారుడు సర్వాయి పాపన్న అన్నారు. గోల్కొండ ఖిల్లాను పాలించిన గొప్ప వీరుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోయేడి నర్సింలు, ఎస్.శేఖర్‌గౌడ్, నాగాగౌడ్ పాల్గొన్నారు.

గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య
- కందకుర్తి గోదావరి వంతెన పరిశీలన

రెంజల్, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. సోమవారం మండలంలోని కందకుర్తి గోదావరి నది వంతెనతో పాటు పుష్కర ఘాట్‌ను పరిశీలించారు. మూడు రోజుల నుంచి అతి భారీగా కురుస్తున్నందున గోదావరి నీటి ప్రవాహన్ని పరిశీలించామన్నారు. రోజురోజుకూ నీటి ప్రవాహం పెరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహం వద్దకు రాకూడదని సూచించారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్, డయల్ 100కు, పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 59700ను సంప్రదించాలని అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ చంద్రమోహన్‌కు సూచించారు. పంట నష్టం వివరాలను వ్యవసాయ శాఖ అధికారి సిద్ది రామేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ చంద్రమోహన్, మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్దిరామేశ్వర్, ఏఈవో గోపికృష్ణ తదితరులున్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

డిచ్‌పల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీలో సోమవారం రెండో రోజు పీజీ పరీక్షలు ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల 2, 4 సెమిస్టర్ పరీక్షలను సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరిలు ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. వీసీ వెంట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, కంట్రోలర్ ప్రొఫెసర్ సంపత్‌కుమార్, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంట చంద్రశేఖర్, అడ్మిషన్ డైరెక్టర్ వాసం చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

దేవి: మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కూలీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : వార్-2 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : వార్-2 (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

పీవీఆర్ మల్టిప్లెక్స్ (వేణుమాల్)
స్క్రీన్-1 : కూలీ (11.00, 2.35, 6.10, 9.45)
స్క్రీన్-2 : కూలీ (10.10, 4.35, 11.00)
: మహావతార నరసింహా (1.45, 8.10)
స్క్రీన్-3 : వార్-2 (హిందీ) (11.15, 3.00, 6.40, 10.15)
స్క్రీన్-4 : వార్-2 (తెలుగు) (11.00, 2.45, 6.30, 10.10)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : కూలీ (10.30, 1.00, 4.10, 7.20, 10.30)
స్క్రీన్-2 : వార్-2 (తెలుగు) (10.10, 1.05, 4.20, 7.35)
: వార్-2 (హిందీ) (10.40)
స్క్రీన్-3 : కూలీ (10.30) : మహావతార్ నరసింహా (1.40, 7.40)
: వార్-2 (హిందీ) (4.20)
: వార్-2 (తెలుగు) (10.20)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.101,400	రూ.93,600	రూ.1205

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.230	రూ.280	రూ. 300

